నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే ముద్ర


వేటపాలెం అనాథ వృద్ధ శరణాలయంలో కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు


ఎమ్మెల్యే కరణానికి పుష్పగుచ్ఛం ఇస్తున్న కౌన్సిలర్లు


ఏరియా వైద్యశాలలో బాలింతలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న పార్టీ నాయకులు

● సేవా కార్యక్రమాలతో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

చీరాల: నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి తనదైన ముద్ర వేశారని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు పేర్కొన్నారు. చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పుట్టినరోజు వేడుకలను మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్ అండ్‌బీ అతిథి గృహం వద్ద నుంచి పార్టీ నాయకులు ర్యాలీగా బయలుదేరి గడియార స్తంభం సెంటర్‌లో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అధ్యక్షత వహించారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ చీరాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించారన్నారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు. అలానే చీరాల ఏరియా వైద్యశాలలో బాలింతలకు, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, పార్టీ పట్టణ-1 అధ్యక్షుడు కొండ్రు బాబ్జి, చీరాల మండల అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజ్‌కుమార్, ఆర్‌బీకే చైర్మన్లు కావూరి రమణారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, మున్సిపల్ కౌన్సిలర్ పొత్తూరి సుబ్బయ్య, జేసీఎస్ రూరల్ ఇన్‌చార్జి బుర్ల సాంబశివరావు, కో–ఆప్షన్ సభ్యులు షేక్ కబీర్, శ్రీకామాక్షి కేర్ హాస్పిటల్ ఎండీ తాడివలస దేవరాజు, మాజీ వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు ఒంగోలులోని ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛాన్ని అందించి అనంతరం కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, చీమకుర్తి బాలకృష్ణ, కె.యానాదిరావు, గుంటూరు ప్రభాకరరావు, కంపా అరుణ్, మల్లెల లలిత పార్టీ నాయకులు గోలి గంగాధర్, మల్లెల రాజశేఖర్, యాతం మేరిబాబు తదితరులు ఉన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి, శ్రీకామాక్షి కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో చీరాల ఏరియా వైద్యశాలలో బాలింతలకు పండ్లు, రొట్టెలు, పసిపాపలకు జుబ్బాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సుభాషిణి, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ అడ్డగడ మల్లికార్జున, సన్నపనేని రామకృష్ణ, బాచిన నాగమల్లేశ్వరరావు, డాక్టర్ విజయకుమార్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వేటపాలెం: దేశాయిపేట పంచాయతీ నీలకంఠాపురంలో గల అనథా వృద్ధ శరణాలయంలో వృద్ధులకు పార్టీ నాయకులు అన్నదానం చేశారు. ముందుగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, ఆర్‌బీకే చైర్మన్ పల్ల పోలు శ్రీనివాసరావు, పృథ్వీ చంద్రమోహన్, ఆవుల అశోక్, దంతం హనుమంతరావు, నంగు ప్రభాకరరెడ్డి, హరికృష్ణ, పిట్టు హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

జాతీయ సమైక్యధీరుడు సర్దార్ వల్లభాయ్ పటేల్


స్వర్ణ జేపీఎలో ఉక్కుమనిషికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


ఇడుపులపాడులో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

● పటేల్ జయంతి సందర్భంగా ఘనంగా ఏక్తా దివస్

కారంచేడు: భారత ఉక్కు మనిషిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చరిత్రలో నిలిచిపోయారని ఎంఈఓలు ఎంవీ సత్యన్నారాయణ, మొలబంటి వెంకటేశ్వర్లులు అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీలో పటేల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని కుంకలమర్రు మెయిన్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో వల్లభాయ్ పటేల్ చిత్రపటంతో పాటు, మొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చిత్రపటాలకు ఉపాధ్యాయులు పావులూరి శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కారంచేడు ఉర్దూ, కుంకలమర్రు సీసీలో పీ నాగమణి, బాబూరావులు, దగ్గుబాడు మెయిన్‌లో భవనం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో విద్యార్థులు ఊరేగింపు నిర్వహించారు.

జాతి ఐక్యతకు కృషి చేసిన పటేల్..

చీరాల అర్బన్: భారత జాతి ఐక్యతకు కృషి చేసిన మహనీయుడు వల్లభాయ్ పటేల్ అని విశ్రాంత బ్యాంకు మేనేజర్ జి.హరిప్రసాద్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మంగళవారం చీరాల శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ డి.ధనమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు సర్విశెట్టి సుబ్బరామయ్య, పి.భానుచంద్రమూర్తి, భావనారాయణ, అందె కనకలింగేశ్వరరావు, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నాయకుల త్యాగాలు గుర్తుంచుకోవాలి..

ఇంకొల్లు (చినగంజాం): జాతీయ నాయకుల త్యాగాలను ప్రతి విద్యార్థి గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని ఇడుపులపాడు విద్యాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పిడవర్తి పేరిరెడ్డి అన్నారు.


చీరాలలో పటేల్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పిస్తున్న సీనియర్ సిటిజన్స్

పటేల్ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న జాతీయ ఐక్యతా దినోత్సవం, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని పాఠశాల ఆవరణలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పటేల్, ఇందిరాగాంధీ చిత్రపటాలకు ఘనంగా పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అట్లతద్దె వేడుకలు


వేటపాలెంలో పూజల్లో పాల్గొన్న మహిళలు


అద్దంకి: గోశాలలో ఏర్పాటు చేసిన ఉయ్యాల

వేటపాలెం: ఇస్తినమ్మ వాయనం.. పుచ్చుకుంటినమ్మ వాయనం అంటూ పెళ్లైన యువతులు ముత్తైదువులకు అట్లతద్ది వాయనాలు ఇచ్చిపుచ్చుకొని నోములు నోచుకున్నారు. మంగళవారం మండల పరిధిలోని గ్రామాల్లో మహిళలు అట్లతద్దె పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. కొత్తగా పెళ్లైన మహిళలు ఉదయాన్నే లేచి గౌరీదేవికి నిష్ఠతో ఉపవాసాలు ఉండి నోములు నోచుకున్నారు. సాయంకాలం ఇంటి చుట్టు పక్కల పది మంది ముత్తైదువులు, పోతురాజుగా ఒకరు ఉండి గౌరిదేవి వ్రతాలు నోచుకున్నారు. అనంతరం అట్లు, పిండి వంటలు, కొత్త బట్టలు, ముత్తైదువులకు ఇచ్చి ఇస్తినమ్మ వాయనం.. పుచ్చుకుంటినమ్మ వాయనం అంటు ఒకరికొకరు వాయనాలు అందుకున్నారు. అనంతం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఉయ్యాలల్లో మహిళలు ఉత్సాహంగా ఊగారు.

ఊయలలూగిన చిన్నారులు, మహిళలు..

అద్దంకి రూరల్: స్థానిక హరిహర గోకులం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం గోశాలలో అట్లతద్దె వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోశాల ఆవరణలో ఉయ్యాలలు వేశారు. మహిళలు, పిల్లలు పాల్గొని తద్దె తీర్చుకుని , ఉయ్యాలలు ఊగారు. పురాతన సంప్రదాయాలను కాపాడుతూ గోవులను సంరక్షిస్తున్న గోశాల నిర్వాహకుడు గోనుగుంట సుబ్బారావును పలువురు ప్రముఖులు అభినందించారు. కార్యక్రమంలో గార్లపాటి శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, పోకూరి శ్రీనివాసరావు, అమర శ్రీను హనుమ, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

గ్రామదర్శినిని విజయవంతం చేయాలి

కారంచేడు: రేపటి నుంచి మండలంలో నిర్వహించనున్న గ్రామదర్శిని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం ఆయన మండల పరిషత్ సమావేశ హాలులో మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ప్రతి మండలంలో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో నిర్వహించే గ్రామదర్శిని కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రాలు, వసతి గృహాల నిర్వహణ, గృహనిర్మాణాలు, నాడు–నేడు పాఠశాలలు, సబ్ సెంటర్లు, గ్రామ పంచాయితీ కార్యాలయాలు వంటి విషయాలపై సమగ్ర సమాచారంతో కూడిన సర్వే జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఆర్ రమేష్‌బాబు, అన్ని గ్రామాల సీనియర్ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లక్ష్మీనారాయణ

మార్టిన్ లూథర్‌కు నివాళులు


లూథర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పాస్టర్లు

చీరాల రూరల్: స్థానిక సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చిలో మంగళవారం రాత్రి మార్టిన్ లూథర్ మతోద్ధారణ పండుగను ఘనంగా నిర్వహించారు. ముందుగా చర్చి పాస్టర్లు కొమ్మిన జోసఫ్ కేరి, పిల్లి దేవదాసులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చి ఆవరణలోని లూథర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గతంలో క్యాథలిక్‌కు వ్యతిరేకంగా ప్రొటెస్టెంట్స్‌ను బలపరచిన మార్టిన్ లూథర్ అత్యంత వేగంగా దేశంలో కూడా లూథరన్ సంఘాలను స్థాపించి దేవుని వాక్య పరిచర్యలు ప్రారంభించారని చెప్పారు. కార్యక్రమంలో చర్చి చైర్మన్ దేటా అశోక్ కుమార్, ట్రెజరర్, పీసీసీ ఎల్‌సీసీ, స్త్రీల సమాజం, సంఘస్తులు పాల్గొన్నారు.

పండ్లతోటల సాగుకు ప్రభుత్వం చేయూత

బల్లికురవ: ప్రభుత్వం పండ్లతోటలు, పూదోటల సాగుకు రాయితీలతో చేయూతనిస్తున్నట్లు మార్టూరు ఉద్యాన శాఖాధికారి బీ. హనుమంతనాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎకరా మామిడి సాగుకు రూ.13,300, జామసాగుకు రూ.29331, దానిమ్మకు రూ.26672, డ్రాగన్ ఫ్రూట్, నేరేడుకు రూ.6 వేలు పూదోటలైన బంతి, చామంతి, గులాబి, లిల్లీ తోటలకు రూ.16000, ఫారం పొండ్లకు రూ.75 వేలతో చేయూత నిస్తున్నట్లు చెప్పారు. ఉపాధి హమీ పథకం లబ్ధి పొందని రైతు ఆర్‌బీకేలో దరఖాస్తు చేసుకోవాలని హనుమంతనాయక్ కోరారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

చినగంజాం: మండలంలోని కొత్తపాలెం పంచాయతీ సత్తాయిపాలెంలో పేకాట ఆడుతున్న ఏడుగురు జూదరులను మంగళవారం సాయంత్రం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై కే సురేష్ వివరాల మేరకు.. పోలీసులు పేకాట ఆడుతున్నారన్న సమాచారాన్ని తెలుసుకొని దాడి చేసి వారి వద్ద నుంచి రూ 36,350 నగదు స్వాధీనం చేసుకుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి


క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్న సీఐ, ఎస్సై, సిబ్బంది

అద్దంకి రూరల్: పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని సీఐ రమేష్ అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి స్థానిక పోలీసు స్టేషన్ నుంచి విద్యార్థులతో కలిసి పట్టణ వీధుల్లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలోఎస్సై టి. వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఒలంపియాడ్ పరీక్షల్లో విద్యార్థిని ప్రతిభ


విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

చీరాల అర్బన్: చీరాలలోని నారాయణ స్కూల్‌లో నిర్వహించిన సీ–ఎస్‌ఏపీఎస్ పరీక్షల్లో నారాయణ స్కూల్‌లో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని షేక్ పూర్ణీషా ప్రతిభ కనబరిచిందని ప్రిన్సిపాల్ సాయి పావని మంగళవారం తెలిపారు. ఐఎస్‌సీఓలో ఆలిండియాలో 32వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు సాధించిందన్నారు. ఈ సందర్భంగా అకడమిక్ డీన్ శ్రీకృష్ణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరీలు విద్యార్థినికి మెడల్స్, సర్టిఫికెట్ అందించారు.

నేడు జగనన్నకు చెబుదాం కార్యక్రమం


మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి దెబోరా

వేటపాలెం: మండల ప్రజాపరిషత్ సమావేశ హాల్లో నేడు బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ప్రత్యేకాధికారి జే రాజ్‌దెబోరా తెలిపారు. ఈసందర్భంగా అధికారులతో సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా, జేసీ, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. మండలంలో ప్రజలు వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రూతమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.